సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 | సంచిక : 169 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 14 నవంబర్ 2025 | పేజీలు : 04







## అభివృద్ధి, సంక్షేమం సర్కారు లక్ష్యం

▪ మంత్రి ధనసరి అనసూయ

**జయశంకర్ భూపాలపల్లి, మన చౌరాస్తా :**

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట రామప్ప సరస్సులో 13 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ద్వీపం అభివృద్ధి పనులు, జిల్లా కేంద్రంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న ముస్లిం కమ్యూనిటీ హాల్, 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లకు, 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న తెలంగాణ గెజిటెడ్ భవనానికి, 10 లక్షల రూపాయలతో నిర్వహించనున్న నాన్ గెజిటెడ్ భవనానికి, గట్టమ్మ వద్ద మూడు కోట్ల 62 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 33/11 తేదీ విద్యుత్ ఉపకేంద్రానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీచైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలిసిశంకు స్థాపన చేయగా, 61 లక్షల రూపాయలు ఏర్పాటుచేసిన బండారిపల్లి జంక్షన్, సుందరీకరణ పనులకు, ఐ లవ్ యు ములుగు సింబల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రామప్ప సరస్సు లో ద్వీపం అభివృద్ధి చేయటానికిన ిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా శివుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి, చెరువు మధ్యలో 20 ఎకరాల స్థలం ఉండగా ఏడు ఎకరాలలో టూరిజం శాఖ ద్వీపం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. రామప్ప సరస్సులో ఎంత నీరొచ్చినా ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పనులు పూర్తి చేయడం జరుగుతుందని, సహజ సిద్ధమైన ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికంగా యోగ, పూజలు, శివతాండ నృత్యాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రామప్పకు ఇప్పటికే యునిస్కో గుర్తింపు వచ్చిందని, ఆలయ సమీపంలో ఆడిటోరియం నిర్మాణం పూర్తి కావడమే కాకుండా ఆలయాల పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ములుగు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్ల ఏర్పాటుతో పాటు లింకు రోడ్ల పనులను పూర్తి చేయడం జరిగిందని, ఆయా గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచామని అన్నారు. వచ్చే డిసెంబర్ కాలానికి తాము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకువివరిస్తామని, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ అభివృద్ధి తమకు రెండు కలలాంటిమని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో ములుగు నియోజకవర్గ ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరమే విద్య, వైద్యం, అభివృద్ధి, పర్యాటక ప్రాంతం అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలోనే ములుగు జిల్లాను అభివృద్ధిలో ముందు స్థానంలో నిలిచేలా కృషి చేస్తున్నామన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కొరత కారణంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ, నేడు మంత్రిగా ప్రజా ప్రభుత్వంలో కొనసాగుతూ పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి వివిధ పనులను చేపట్టడం జరుగుతున్నదని వివరించారు.

## ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలి

▪ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




wanted

విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way



# ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలి

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులకు గురువారం కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నింటి కన్నా ముందు ఆరోగ్య పరిరక్షణ అనేది చాలా ముఖ్యమైనదని, కానీ ఎవరికి వారు వారి దైనందిక కార్యకలాపాలలో బిజీ గా ఉండడం వలన కొంత మేరకు ఆరోగ్యం పైన దృష్టి పెట్టడానికి సమయం ఉండదన్నారు. ఈ క్రమంలో ఉద్యోగులకు, మీడియా వారికి ఒక స్పెషల్ డ్రైవ్ గా ఈ మెడికల్ క్యాంపుని



ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఉద్యోగుల సేవలను పొందడంతో పాటు వారి ఆరోగ్యం కూడా ప్రధానమైనదే అని భావించి ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన కలెక్టర్ కి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపు నందు మొత్తం 242 మంది జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్ట్, చర్మ,



గ్యాస్ట్రిక్, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, కంటి మొదలగు సమస్యలపై కన్సల్టెషన్స్ చేయించుకున్నారు. కార్యక్రమలో డీఎంహెచ్‌వో మల్లికార్జునరావు, జనగామ జిల్లా, ప్రోగ్రాం అధికారులు, ఐడీఓసీ అధికారులు, ఉద్యోగులు, వన్ మేడి హబ్ సిబ్బంది పాల్గొన్నారు.




# సోమేశ్వరాలయ అభివృద్ధికి కృషి

■ **పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండలంలోని ప్రసిద్ధ ప్రాచీన దేవస్థానం శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి దిశగా కీలక చర్యలు చేపడుతున్నట్లు శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి తెలిపారు. గురువారం ఆలయాన్ని అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే, అభివృద్ధి పనులను సమీక్షించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కార్తీక పౌర్ణమి రోజున భక్తులకు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఆలయాన్ని మరోసారి సందర్శించా. ఆలయ ప్రాంగణంలో 5 హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేపట్టారు. అదేవిధంగా




అఖండ జ్యోతి కొత్త నిర్మాణం, అఖండ జ్యోతికి వెళ్లే మార్గంలో మెట్లు ఏర్పాటు, అలాగే పంచగూళ్ల ఆలయం దగ్గర నుండి గుట్టపైకి ఘాట్ రోడ్ నిర్మాణం, కిచెన్ షెడ్ పెండింగ్ పనులను పూర్తి చేయడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.




# క్యూ కాంప్లెక్స్‌ను పరిశీలించిన కొమ్మూరి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి లో శ్రీ మల్లికార్జున దేవస్థానానికి సంబంధించిన 50 గదుల నిర్మాణం, క్యూ కాంప్లెక్స్ పనులను డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ నెల ఆఖరి వరకు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఆలయ అధికారులు, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, సిద్దిపేట ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గౌడ్, దేవస్థానం డైరెక్టర్ లింగంపల్లి శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొచ్చు ఎల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్పుల కృష్ణ, మండల సెక్రటరీ జంగని రవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏర్పుల రాజు, మాజీ సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి, మండల యూత్ సెక్రటరీలు ఉప్పల వంశీ, జనగామ శ్రీకాంత్, యేనిశెట్టి కిరణ్, టౌన్ అధ్యక్షుడు గుండా మహేష్, సోషల్ మీడియా యూత్ కోఆర్డినేటర్ కొయ్యడ ప్రశాంత్, సిలివేరు మల్లేశం మండల సోషల్ మీడియా కన్వీనర్ చింతల రమేష్ ఉన్నారు.

# ‘కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి రైతులను ఆదుకోవడం నేర్చుకో!’



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవడం నేర్చుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు ఇమ్మడి జితేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల తుపాను వల్ల జనగామ నియోజకవర్గంలో రైతులు చాలా వరకు నష్టం వాటిల్లి దిగాలుగా ఉంటే వాళ్ల వద్దకు వెళ్లి పరామర్శించకుండా.. అధికార పార్టీలో ఉన్న లీడర్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి నిన్న తన పుట్టినరోజు సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి హంగామా చేయడం సరికాదన్నారు. సంబురాలకు పెట్టిన ఖర్చుతో రైతులను ఆదుకుంటే బాగుండు అన్నారు. కొనుగోలు కేంద్రల్లో అకాల వర్షాల వలన దాన్యం తడిచి కన్నీటి పర్వం అవుతున్న రైతులను ఆదుకోవాడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా

**జనగామ, మన చౌరాస్తా : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గన్‌మెన్ లకావత్ తిరుపతి కుమార్తె వివాహం హనుమకొండలోని అభిరాం గార్డెన్స్‌లో బుధవారం జరిగింది. ఈ వివాహానికి ఎమ్మెల్యే పల్లా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.**

# ఇంటి నిర్మాణం అడ్డుకుంటున్నారు

- **డీపీవోకు ఫిర్యాదు చేసిన బాధితుడు**



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా:** గత ముప్పై ఏండ్ల క్రితం కొనుగోలు చేసిన ఇంటి స్థలం ఇప్పుడు తమదని కొందరు ఇబ్బందులకు గురిచేస్తున్నారని సట్ల రాజయ్య అనే వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బాధితుడు రాజయ్య తెలిసిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో సట్ల రాజయ్య అదే గ్రామానికి చెందిన కనుకమ్మ వద్ద 4గుంటల ఇంటి స్థలం కొనుగోలు చేసాడు. తనకు ఇల్లు లేకపోవడం తో కట్టుకునేందుకు సిద్దమవగా కనుకమ్మ సంబంధికులు గ్రామ పంచాయితీ ఫిర్యాదు చేసి అడ్డుకుంటున్నారని వాపోయాడు. ఇదే విషయంపై జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామం మధ్యలో ఉన్న భూమి తాను కొనుగోలు చేసినప్పుడు ఇండ్ల స్థలంగా ఉన్నదని, ఇప్పుడు వ్యవసాయ భూమిగా మారిందన్నారు. ఇండ్ల స్థలం అని రెవెన్యూ రికార్డులలో ఉన్న భూమి 2019లో రెవెన్యూ అధికారులు వ్యవసాయ పట్టా భూమిగా మార్చడం విడ్డూరంగా ఉందన్నారు. అక్కడ ఉన్న 18గుంటల భూమిలో చాలావరకు ఇండ్లు ఉన్నాయని చెప్పారు. అలాంటిది వ్యవసాయ భూమి అని పట్టాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. సదరు వ్యక్తులు అదే అదనుగా తమ వ్యవసాయ భూమి అని గ్రామం మధ్యలో ఉన్న స్థలంలో ఇండ్లు కూల్చివేస్తామని బెదిరింపులు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. కాగా డీపీవో ఆదేశాలతో మండల పంచాయతీ అధికారి నాగరాజు ఇరు పక్షాలకు నోటీసులు అందించి గురువారం విచారణ చేపట్టారు. ఇరువురి వాంగ్మూలం తీసుకున్న అధికారులు నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి పంపిస్తామని తెలిపారు.



## ఉద్యమకారులకు సన్మానం..

జనగామ జిల్లాలోని గానుగుపహాడ్. చీటకొడూరు బ్రిడ్జిల కోసం పోరాటం చేస్తూ ఇటీవల కేసుల పాలై జైలుకు వెళ్లి వచ్చిన ఉద్యమకారులను గురువారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం కోసం తాను ప్రభుత్వం పోరాడుతానని పేర్కొన్నారు. - మన చౌరాస్తా, జనగామ

# బీసీల ఆక్రోశ సభను విజయవంతం చేద్దాం

- **మండల అధ్యక్షుడు మంద రాజు పిలుపు**



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** వచ్చే 15వ తేదీన కామారెడ్డిలో జరగనున్న బీసీ చలో కామారెడ్డి ఆక్రోశ సభను విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మంద రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 42 శాతం బీసీల రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభ బీసీల హక్కుల కోసం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చకుండా అడ్డుకుంటున్న బీజేపీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే బీసీల పట్ల బిఆర్ఎస్ నిర్లక్ష్య వైఖరి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు వైఫల్యంపై మండిపడ్డారు. మంద రాజు మాట్లాడుతూ "దేశ జనాభాలో మెజార్టీ అయిన బీసీలు గత 78 సంవత్సరాలుగా ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో అవకాశాలు కోల్పోయారు. బీసీల ఉనికి మాయం అయ్యే స్థాయికి చేరుకుంది. ఇప్పుడు సమయం వచ్చింది 'మా వాటా కావాలి, మా అధికారం మాకు కావాలి' అనే నినాదంతో బీసీ సమాజం ఏకమై యుద్ధం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమాన్ని జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ పి.చిరంజీవులు, డాక్టర్ విశారదన్ మహారాజు లు నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు.



ఉద్యోగాలు సాధించిన

# విద్యార్థులకు ఘన సత్కారం

**ముల్కనూర్, మన చౌరాస్తా :** ముల్కనూర్ మోడల్ స్కూల్లో వృత్తి విద్యా కోర్సులు టూరిజం & హాస్పిటాలిటీ, బ్యూటీ & వెల్‌నెస్‌లో ఇంటర్న్‌షిప్ శిక్షణ పొందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సర్టిఫికెట్‌ల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.ఆర్. కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ అనుషా రెడ్డి హుజురాబాద్ హాజరై విద్యార్థులను అభినందించారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు సాధించడాన్ని గుర్తిస్తూ, వారికి కూడా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రెహమాన్, వృత్తి విద్య అధ్యాపకులు కె. సందీప్, బి.సంధ్య తదితరులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మంచాల యాదిలో స్మారక స్థూపం



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన కీర్తిశేషులు మంచాల తిరుపతి యాదిలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్మారక స్థూపం నిర్మాణానికి గురువారం నాడు భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నుంచి మొదలైన తిరుపతి ప్రస్థానం అంచలంచెలుగా ప్రతి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి బలమైన పునాది వేశాడు. ఈ క్రమంలో నాటి దివంగత ఎమ్మెల్యే చిన్నమనేని రాజేశ్వరరావు, దివంగత మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి పెద్దలుగా రమాదేవితో ఆదర్శ వివాహం చేశారు. నాటి నుండి తాను మృతి చెందే వరకు నిరుపేద, కార్మిక, కర్షక, మహిళ అభ్యున్నతి కోసం వారి హక్కుల కోసం పోరాటం చేసి అమరుడయ్యాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ కండ రమేష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వల్లాల రమేష్, సిపిఐ పార్టీ నాయకులు ఆదరి రమేష్, స్నేహితులు కండె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (TET) - 2026కు సంబంధించిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈసారి టెట్ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBT) విధానంలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఈనెల 15 నుంచి 29 వరకు జరుగుతుంది.అభ్యర్థులు TSTET అధికారిక వెబ్‌సైట్ లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. టెట్ పరీక్షలు జనవరి 3 నుంచి జనవరి 31 వరకు దశలవారీగా నిర్వహించనున్నారు. పేపర్-I మరియు పేపర్-II రెండు పరీక్షలూ CBT విధానంలో ఉంటాయి.

పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లు, షెడ్యూల్ మరియు ఇతర మార్గదర్శకాలు త్వరలో ప్రకటించనున్నారు. పేపర్-Iకి (క్లాస్ 1-5) డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ / B.Ed (స్పెషల్ ఎడ్యుకేషన్) వంటి అర్హతలు అవసరం. పేపర్-IIకి (క్లాస్ 6-8) సంబంధిత విషయంలో డిగ్రీతో పాటు B.Ed అర్హత ఉండాలి. పరీక్ష ముగిసిన కొన్ని రోజుల తర్వాత ప్రాథమిక కీ విడుదల చేసి, అభ్యంతరాలు స్వీకరించి, అనంతరం ఫలితాలు ప్రకటించనున్నారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌ను పరిశీలించి, అవసర మైన పత్రాలతో సమయానికి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.



## దర్శకత్వం వైపు

# రానా

నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. నటుడిగా, నిర్మాతగా, పంపిణీదారుడిగా సినిమా రంగం గురించి పూర్తి అవగాహన ఉన్న రానా మెగాఫోన్ పడితే చిరకాల కోరికను నెరవేర్చుకున్నవాడు అవుతాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. అలానే తాను డైరెక్ట్ చేసే సినిమాలో రానా నటిస్తాడా? లేకపోతే కేవలం దర్శకత్వానికే పరిమితం అవుతాడా? అన్నది చూడాలి.